



శివనగర్ నుంచి కోలాటం ఆడుతూ సంక్షేమ సభకు తరలివెళ్తున్న లబ్ధిదారులు, నాయకులతో కలిసి సభకు వెళ్తున్న డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్

# దారులన్నీ కోట వైపే..

- 'సంక్షేమ సభ'కు తరలిన లబ్ధిదారులు
- పెద్ద సంఖ్యలో వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన 'తూర్పు'

వరంగల్‌చౌరస్తా/కరీమాబాద్/గిర్మాజీపేట/ఖిలావరంగల్, అక్టోబర్ 6: ఖిలావరంగల్ వాకింగ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన తూర్పు నియోజకవర్గ సంక్షేమ సభకు 36వ డివిజన్ నుంచి భారీగా లబ్ధిదారులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు 36వ డివిజన్ పరిధిలోని చింతల్, పుప్పాలగుట్ట, జ్యోతిబసుకాలనీ, చంద్రవదన కాలనీ నుంచి లబ్ధిదారులతో కలిసి కాలినడకన డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించనుందన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, మైనార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అలాగే, కరీమాబాద్ పరిధిలోని పలు డివిజన్ల నుంచి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్దం రాజు, మరుపల్ల రవి, పోశాల పద్మ, ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కేడల జనార్దన్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. మంత్రి కేటీఆర్ సభకు 25, 26, 28, 33వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, లబ్ధిదారులు తరలివెళ్లారు. డీజే, కోలాటాల నడుమ ఆటపాటలతో సందడిగా తరలివెళ్లారు. అంతేకాకుండా 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో కార్యకర్తలు, లబ్ధిదారులు భారీగా తరలివెళ్లారు. అలాగే, 37వ డివిజన్ దళితవాడ నుంచి లబ్ధిదారులతో కలిసి నాయకులు సభకు తరలారు. శివనగర్ నుంచి కోలాటం ఆడుతూ లబ్ధిదారులు తరలివెళ్లారు.



కరీమాబాద్: సంక్షేమ సభకు తరలివెళ్తున్న 32వ డివిజన్ ప్రజలు



గిర్మాజీపేట: 25వ డివిజన్ నుంచి కేటీఆర్ సంక్షేమ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్

కాశీబుగ్గ, అక్టోబర్ 6: వరంగల్ 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం ఖిలావరంగల్‌లో జరిగిన సంక్షేమ సభలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అతడికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కుమారస్వామికి శుభాకాంక్షలు తెలిపారు.



కుమారస్వామికి గులాబీ కండువా కప్పుతున్న మంత్రి కేటీఆర్

### పాతముగ్దుంపురం విలీన ప్రక్రియ పూర్తి

చెన్నారావుపేట, అక్టోబర్ 6: పాతముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తయినట్లు తహసీల్దార్ ఫణికుమార్ శుక్రవారం తెలిపారు. ఇకపై పాతముగ్దుంపురం గ్రామం అధికారికంగా చెన్నారావుపేట మండలంలో కొనసాగుతుందని తహసీల్దార్ స్పష్టం చేశారు.

### నర్సంపేటలో ఆరు వేల మందితో ర్యాలీ

నర్సంపేట, అక్టోబర్ 6: నర్సంపేటలో మెడికల్ కళాశాల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గడ్డమీది బాలకృష్ణ, బీఆర్ఎస్‌వీ డివిజన్ కన్వీనర్ సదిరం వినయ్, ఎంఎస్ఎఫ్ నాయకుడు మంచాల హరినాథ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆరు వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేటలో మెడికల్ కళాశాల మంజూరుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి చేశారని తెలిపారు. ర్యక్రమంలో సిద్ధు, రాహుల్‌ద్రావిడ్, తేజ, ప్రణయ్, శ్రీకాంత్, వినయ్‌కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నర్సంపేటరూరల్, అక్టోబర్ 6: గురిజాలకు చెందిన లబ్ధిదారులు జనగాం సునీత, అందె కవిత, జనగాం కనకలక్ష్మి, కక్కెర్ల లలిత, సామల కళావతికి సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ, ఆర్ఐ రజాక్ శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కల్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరమన్నారు.

### ఎల్ ఎల్ ఎఫ్ భవనాలకు శంకుస్థాపన

నర్సంపేట, అక్టోబర్ 6: పట్టణంలో ఎస్ఎల్ఎఫ్ భవనాల నిర్మాణాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. 17, 18, 21, 23, 24 వార్డుల పరిధిలో ఎస్ఎల్ఎఫ్ భవనాలకు నిధులు మంజూరయ్యాయి. మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు భవనాలు లేకపోవడంతో సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. మహిళల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిధులు కేటాయించారని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాయిడి కీర్తి, పద్మ, శ్రీదేవి, దుష్యంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### నాగారంలో భూమిపూజ

నెక్కొండ: నాగారంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి-స్వప్న దంపతుల సహకారంతో రూ. 20 లక్షల నిధులు మంజూరు కాగా, గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి సర్పంచ్ జల్లె సుదర్శన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీలం వెంకన్న, రైతు సంఘం చైర్మన్ కె.నగేశ్, సీఏలు పాల్గొన్నారు. అలాగే, నెక్కొండలో నాలుగు వీవోలకు సంబంధించిన భవన విస్తీర్ణతకు ఎమ్మెల్యే రూ. 25 లక్షలు మంజూరు చేయగా, నిర్మాణ పనులకు సొసైటీ చైర్మన్ రాము శంకుస్థాపన చేశారు.

### అంధుల పాఠశాలలో తరగతి గది ప్రారంభం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 6: వరంగల్ దేశాయిపేటలోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలకు ఎన్నారై ఆధ్వర్యంలో నిర్మించిన ప్రత్యేక తరగతిని శుక్రవారం ప్రారంభించారు. ఆస్ట్రేలియాలో నివాసముంటున్న జలాడి మురళి కుమారుడు ఆరూశ్ జలాడి పుట్టిన రోజు సందర్భంగా రూ. 3000 డాలర్లను విరాళంగా ఇచ్చారు. దీంతో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ కనకదుర్గ సహకారంతో అంధుల పాఠశాల విద్యార్థుల కోసం శాశ్వత ప్రాజెక్టు కింద తరగతి గదిని క్లబ్ ప్రతినిధి సులోచన బిల్లా నిర్మించారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్‌రావు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్, ప్రముఖ రచయిత పొట్లపల్లి శ్రీనివాసరావు, పోకల చందర్, కె.వెంకట్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ కాబినెట్ సెక్రటరీ సీహెచ్ వెంకటరమణారెడ్డి, జె.చంద్రశేఖర్, క్లబ్ ప్రెసిడెంట్ ఆకుల వనజ, క్లబ్ సభ్యులు, పాఠశాల ఆర్గనైజర్ ఎన్.కల్యాణి పాల్గొన్నారు.



తరగతి గదిని ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఐదుగురు విద్యార్థులు

ఖానాపురం/నర్సంపేటరూరల్, అక్టోబర్ 6: అశోక్‌నగర్ సైనిక్ డిగ్రీ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న దేవరాజ్, కున్సోత్ నవీన్, ఎర్ర వంశీ, దొంగ్రే అజయ్, జాదవ్ రవి ఎంపికయ్యారని తెలిపారు. వారిని అధ్యాపకులు అభినందించారు. అలాగే, నర్సంపేట మండలం గురిజాలకు చెందిన ముచ్చింపుల మల్లికార్జున్ కుమారుడు శివకుమార్ జైలు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. మొత్తంమీద గురిజాల నుంచి ఐదుగురు కానిస్టేబుళ్లుగా ఎంపిక కావడంపై సర్పంచ్ గొడిశాల మమత-సదానందం, ఎంపీటీసీ శ్రీలత-రమేశ్ హర్షం వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, JANGAON: AT JANGAON**
I.A.NO. 57 OF 2022 IN
O.S.No.69 OF 2010
Between:
Chirrabudla Uma Rani
... Petitioner/ Plaintiff
AND
Pothireddy Saritha and others
... Respondents/ Defendant no. 1 to 11 &
Proposed Defendant no. 12 to 35
To
34. Sayed Shahinaju, W/o. Sayed Yakub Pasha, Age 50 years, Occ: House Wife, R/o. H.No.1-59/1, Ehugullu Redlawada, Enumamula Warangal District - 506 369.
**NOTICE**
That the above case is filed by the petitioner/ plaintiff against the respondents/ respondents/ defendants for partition and separate possession of her share out of the suit schedule properties and she also filed the above main petition for your impleadment as you purchased part of the suit schedule property and said matter is posted on 10-10-2023 for your appearance. If you fail to appear on 10-10-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **S.SREEKANTH**
**GAJULA RAVINDER**
ADVOCATES: BHONGIR

## 'సీకేఎం'లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 6: వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ చందా కాంతయ్య ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం కళాశాలలో పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారం కళాశాలను ప్రభుత్వపరం చేస్తూ, ఇందులో పని చేస్తున్న అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరిస్తూ జీవో నంబర్ 77ను ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతాపూర్వకంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా కళాశాల తొలి వ్యవస్థాపకుడు చందా కాంతయ్య, ప్రిన్సిపాల్‌గా పని చేసిన ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కళాశాల ప్రభుత్వపరం కావడానికి తోడ్పాటు అందించిన తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, డాక్టర్ చందా కాంతయ్య కుమారుడు డాక్టర్ చందా విజయ్‌కుమార్, చందా శ్రీకాంత్, అసోసియేషన్, పాలకవర్గ సభ్యులు, రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, ఉపేంద్రశాస్త్రి, ప్రిన్సిపాల్ శశిధర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్ మోహన్, జీకే కుమార్, కెప్టెన్ పి.సతీశ్‌కుమార్, గోపి, శ్రీనివాసరెడ్డి, రవి, అరుణ, రాజశ్రీ, సుమలత పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అధ్యాపకులు

## ఎంజీఎం దవాఖానలో నర్సింగ్ ఆఫీసర్ల వేడుకలు





కేక్ కట్ చేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లు

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 6: వైద్య విభాగంలో నర్సింగ్ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం స్టాఫ్ నర్సులకు నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తింపు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తూ ఎంజీఎం దవాఖానలో తెలంగాణ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీఎం ఆవరణలో ఎంజీఎం విభాగం అధ్యక్షురాలు ప్రమీళావతి కేక్ కట్ చేశారు. కీలకమైన నర్సింగ్ సేవల విభాగాన్ని గుర్తించి హోదాను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసి వైద్య విభాగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటిందని ఆమె అన్నారు. నర్సింగ్ ఆఫీసర్లు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ ఎంజీఎం విభాగం కార్యదర్శి తిరుమలాదేవి, మాజీ అధ్యక్షురాలు యాకమ్మ, సుధామణి, జయసుధ, అరుణ, హైమావతి, అమల, రేణుక, నాగలక్ష్మి, విమల పాల్గొన్నారు.

### నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

దుగ్గొండి, అక్టోబర్ 6: రైతులు నాణ్యమైన విత్తనాలతో పంట సాగు చేయడం వల్ల అధిక దిగుబడి సాధిస్తారని జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. చలపర్తిలో రైతు ఉలేరావు సుధాకర్ సాగు చేసిన పత్తి పంటను రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. మేలు రకం విత్తనాలతో ఒక్కో చెట్టుకు 70 నుంచి 80 వరకు కాయలు ఉన్నాయన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కోటేశ్వర్‌రావు, బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, కర్రు రమేశ్, రాము, రమేశ్, ఆనందరావు, సుధాకర్, భిక్షపతి, రైతులు పాల్గొన్నారు.